
ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు



ముగ్గు వేస్తున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి


ముగ్గును పరిశీలించి మార్కులు వేస్తున్న న్యాయనిర్ణేతలు

# పుడమి పులకించేలా..

**ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన ● ఐమాక్స్ ఎదురుగా ఉన్న సరస్వతీ విద్యామందిర్ స్కూల్‌లో ముగ్గులు వేసేందుకు పోటీపడ్డ మహిళలు**

**ఖైరతాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు.. గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగిసెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ముగ్గుల పోటీలను అమీర్‌పేట్ జోన్ పరిధిలో వైభవంగా నిర్వహించారు. ఖైరతాబాద్ ఐమాక్స్ ఎదురుగా ఉన్న సరస్వతి విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో 96 మంది మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి, జీహెచ్ఎంసీ జూబ్లీహిల్స్ సర్కిల్ ఉప కమిషనర్ వి.ప్రశాంతి ముఖ్య అతిథులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. సైఫాబాద్ పీజీ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలక్ష్మి, హోం సైన్స్ కళాశాలకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శిరీష న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతిని మాధురి నేమా గెలుచుకొని ట్రోఫీతో పాటు రూ.6 వేల నగదు బహుమతిని అందుకున్నారు. రెండవ బహుమతిని ఆర్.నాగలక్ష్మి సొంతం చేసుకొని కప్‌తో పాటు రూ.4 వేల నగదు అందుకున్నారు. మూడవ బహుమతిని ఎ.లక్ష్మి కైవసం చేసుకోగా ఆమెకు కప్‌తో పాటు రూ.3 వేల నగదు అందజేశారు. ముగ్గుల పోటీల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.మహేందర్‌బాబు, మహేష్ యాదవ్, వి.ప్రవీణ్ కుమార్, గంగాధర్ యాదవ్, ఆంధ్రజ్యోతి విలేకరులు లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్, చక్రధర్, మల్లేష్, అర్జున్, రమేష్, ఉద్యోగులు కార్తీక్, శ్రీనివాస్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.


ముగ్గు వివరాలు వెల్లడిస్తున్న మహిళ

### సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట

ఆంధ్రజ్యోతి మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. విజేతలకు బహుమతులను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముగ్గులు వేయడం సులభమేమీ కాదని, దాదాపు రెండు గంటల పాటు శ్రమిస్తే గాని ముగ్గుగు అందం రాదన్నారు. ఇలాంటి పోటీలతో మహిళలు, యువత, చిన్నారులు మన సంస్కృతికి అలవాటు పడతారన్నారు. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి మాట్లాడుతూ.. పాశ్చాత్య పోకడలతో మన సంస్కృతిని మనమే దూరం చేసుకుంటున్నామని, పిల్లలకు మంచి నడవడికతో పాటు మన ఆచారాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ వి.ప్రశాంతి మాట్లాడుతూ.. ఇలాంటి పోటీలతో మహిళల్లో ఉత్సాహం రెట్టింపు అవుతుందన్నారు. ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు.




రెండవ బహుమతి కైవసం చేసుకున్న ముగ్గు, విజేత


పోటీల్లో ముగ్గు వేస్తున్న యువతి


తాను వేసిన ముగ్గు వద్ద ఫొటో తీయించుకుంటున్న మహిళ


మూడవ బహుమతి పొందిన ముగ్గు, విజేత



ముగ్గులు వేసేందుకు వచ్చిన యువతులు

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**పంజాగుట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పద్మాలయ స్టూడియో, న్యాయవిహార్ ఫీడర్ల పరిధిలోని సినీ నటుడు కోట శ్రీనివాసరావు ఇల్లు, రామానాయుడు గల్లీ, రోడ్ నంబర్ 72, 79, వాటర్ వర్క్స్ ప్రాంతం, న్యాయవిహార్, ప్రశాసన్ నగర్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రామానాయుడు స్టూడియో, హోటల్ దస్పల్లా ఫీడర్ల పరిధిలోని అంబేడ్కర్ నగర్, గేయ రచయిత వందేమాతరం శ్రీనివాస్ ఇల్లు, పటేల్ నగర్, పీజేఆర్ నగర్, బసవతారక నగర్, రోడ్ నంబర్ 37, 38, 39 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ పేర్కొన్నారు.

### గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

మరమ్మతుల కారణంగా గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బేగంపేట పోస్ట్ ఆఫీస్ ఫీడర్ పరిధిలోని బేగంపేట పోస్ట్ ఆఫీస్, గీతాంజలి స్కూల్, బేగంపేట్ రైల్వే స్టేషన్, ఓల్డ్ కస్టమ్స్ బస్తీ, పీఎఫ్ క్వార్టర్స్, బ్రాహ్మణవాడి, వరుణ్ టవర్స్ లైన్, మాతాజీ నగర్ ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు హుడా, చిరాన్ ఫోర్ట్ ఫీడర్ల పరిధిలోని హుడా లైన్, చిరాన్ ఫోర్ట్ క్లబ్, పాస్‌పోర్ట్ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు.

## కుమార్తె చికిత్స కోసం వచ్చిన మహిళ అదృశ్యం


లక్ష్మి(ఫైల్)

**పంజాగుట్ట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి):** కుమార్తె చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి వచ్చిన మహిళ అదృశ్యమైన ఘటన పంజాగుట్ట పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా వీపనగండ్ల మండలం సంగినపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి(37) కూతురు దీపిక ఈ నెల 1న రోడ్డు ప్రమాదంలో గాయపడింది. చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. కుమార్తెకు సహాయంగా ఉండేందుకు వచ్చిన లక్ష్మి 4వ తేదీ రాత్రి పది గంటల సమయంలో బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో ఆదివారం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్ఆర్‌నగర్‌లో గుర్తుతెలియని వృద్ధుడి మృతి

**అమీర్‌పేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** ఎస్ఆర్‌నగర్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఓ హోటల్ పక్కన శనివారం అర్ధరాత్రి సుమారు 60 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. 20 రోజుల క్రితం ఇక్కడికి వచ్చిన ఆయన భిక్షాటన చేస్తూ రాత్రివేళ ఇక్కడ నిద్రిస్తుండేవాడు. అనారోగ్యానికి గురైన ఆ వ్యక్తి చలిగాలులకు మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## వ్యభిచారం చేయాలంటూ కుమార్తెకు కన్నవారి వేధింపులు

**యూసుఫ్‌గూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** కన్న తల్లిదండ్రులే తమ కుమార్తెను డబ్బు కోసం వ్యభిచారం చేయాలని ఒత్తిడి చేస్తున్న ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రహ్మత్‌నగర్‌లో ఉండే దంపతులకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. భర్త మద్యానికి బానిస కావటంతో భార్య వ్యభిచారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఈ క్రమంలో బాలికకు తన తల్లి ఒక నంబర్‌కు కాల్ చేసి డబ్బులు అడగాలని చెప్పడంతో ఓ వ్యక్తికి ఫోన్ చేసింది. అవతలి వ్యక్తి అసభ్యకరంగా మాట్లాడంతో ఫోన్ కట్ చేసింది. అప్పటి నుంచి తల్లిదండ్రులు వ్యభిచారం చేయాలని వేధిస్తుండటంతో పాఠశాల ఉపాధ్యాయులు విషయం చెప్పింది. వారి సలహా మేరకు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం బాలికను సంరక్షణ కేంద్రానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'యువభారతి' ప్రపంచ స్థాయికి ఎదగాలి

● **కేవీ రమణాచారి**

**ఖైరతాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తున్న యువభారతి ప్రపంచ మహాసభలను నిర్వహించే స్థాయికి ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు, సాహితీవేత్త కేవీ రమణాచారి అన్నారు. యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, సత్యకళాభారతి, ఐఐఎంసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సైఫాబాద్ ఐఐఎంసీ కళాశాలలో మూడో తెలుగు వెలుగు సమాఖ్య సమావేశం జరిగింది. సత్యకళాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి పిల్లల్లో తెలుగు భాషపై మక్కువ తగ్గుతోందని, ఏఐ రాకతో వారిలో ఆలోచించే నైపుణ్యం తగ్గుతోందన్నారు. ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ.. మొదట 12 సంస్థలతో ప్రారంభమైన తెలుగు వెలుగు కార్యక్రమంలో నేడు 28 సంస్థలు చేరడం సంతోషమన్నారు. నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ విజయభాస్కర్, సభాధ్యక్షులు వంగపల్లి విశ్వనాథం, ఫణీంద్ర పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న రమణాచారి తదితరులు

## ప్రపంచ రాజధానిగా 'ద్వారక'

● **చరిత్రకారుడు రవీంద్రజిత్**

**పంజాగుట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** గుజరాత్‌లో సముద్రగర్భంలో ఉన్న ద్వారక నగరం ఒకప్పుడు ప్రపంచానికి రాజధానిగా ఉన్నట్లు తన పరిశోధనలో తేలిందని ఇట్స్ సిక్స్ వావ్ సంస్థ ప్రధాన కార్యదర్శి, చరిత్రకారుడు రవీంద్రజిత్ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో ద్వారక నగరంపై కొన్ని సంవత్సరాలుగా పరిశోధనలు చేస్తున్నామని, గత నెల 21న ద్వారకలో నిర్వహించిన శ్రీకృష్ణ జలజప దీక్ష ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిందన్నారు. సముద్రగర్భంలోని పురాతన నగరం కోసం పూర్తిస్థాయిలో తవ్వకాలు విజయవంతమవ్వాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ పర్యాటక రేస్‌లైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 17న ద్వారక సముద్రం నీటిపై "జై ద్వారకా" లోగోను ఆవిష్కరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో భారత భారతి జాతీయ అధ్యక్షుడు వినయ్ పాత్రలే, ఇట్స్ సిక్స్ వావ్ సంస్థ అధ్యక్షుడు షాహీఖాన్, జై ద్వారక ప్రచార అంతర్జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ మీనాక్షి పద్మనాభన్,ఇండియా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ అందుకుంటున్న రవీంద్రజిత్ బృందం

## 28న విద్యుత్ బీసీ ఉద్యోగుల మహాసభ

**హైదరాబాద్ సిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** ఈ నెల 28న తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగులతో హైదరాబాద్‌లో 19వ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తునట్లు విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్నగౌడ్ తెలిపారు. ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లోని విద్యుత్ బీసీ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎంపీ ఈటల రాజేందర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. 2014 జూన్ 2 తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. డైరెక్టర్ల నియామకాల్లో 50 శాతం పోస్టులను బీసీలతో భర్తీ చేయాలన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**యూసుఫ్‌గూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మధురానగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముషీరాబాద్‌కు చెందిన గులాం ముజిమ్మిల్ ఆదివారం తెల్లవారు జామున రేషన్ బియ్యాన్ని ఓ వాహనంలో ముషీరాబాద్ నుంచి జహీరాబాద్‌కు తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఎస్సార్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద తనిఖీ చేయగా 70 బస్తాల రేషన్ బియ్యం ఉండటంతో కేసు నమోదు చేశారు.


పుస్తక రచయిత అమరయ్యను సన్మానిస్తున్న పాత్రికేయులు

## భారతీయ జర్నలిజం ధృవతార 'మానికొండ'

● **కొనియాడిన పలువురు వక్తలు**

**పంజాగుట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** పాత్రికేయ ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావు చూపిన దారిలో జర్నలిస్టులు ఐక్యంగా తమ గళాన్ని వినిపించాలని పలువురు వక్తలు అన్నారు. సీనియర్ జర్నలిస్టు ఆకుల అమరయ్య రాసిన భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభ ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు వేతన బోర్డు రావడం వెనుక మానికొండ చలపతిరావు కృషి అపారమని, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో, ఇందిరా గాంధీతో ఉన్న పరిచయాన్ని జర్నలిస్టుల శ్రేయస్సు కోసం వినియోగించారని కొనియాడారు. విపరీతంగా పుస్తకాలు చదివిన ప్రపంచ ప్రముఖులు ఇద్దరు ఉండగా.. వారిలో బ్రిటన్ మాజీ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ ఒకరు కాగా, రెండో వ్యక్తి జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావని వెల్లడించారు. ఈ సభలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, సీనియర్ జర్నలిస్టులు ఎస్.వినయ్‌కుమార్, జి.వల్లీశ్వర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల్ నాయుడు, సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, నందిరాజు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

● **బీఆర్ఎస్ నాయకురాలు అనూషారామ్**


అనూషారామ్

**యూసుఫ్‌గూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** బీసీ కులాలకు కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేకపోగా బీఆర్ఎస్ పార్టీని విమర్శించటం, బీసీల సంక్షేమం గురించి ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవితపై విమర్శలు చేయటం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకురాలు ఉప్పలపాటి అనూషారామ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని బీసీ కులాలను అక్కున చేర్చుకున్నామని, అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించి వారికి సరైన ప్రాతినిధ్యం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది దాటినా బీసీలకు చేసిందేమి లేదని.. ప్రజాపాలన, కులగణన అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.


పెన్షనర్లను సన్మానించిన శివకుమార్, కృష్ణశర్మ తదితరులు

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి 22న ధర్నా

**ఎర్రగడ్డ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** ఎర్రగడ్డ రాజీవ్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం అఖిల భారత పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పంజాగుట్ట సహాయ పెన్షనర్ల చెల్లింపు అధికారి వీఆర్ శివకుమార్ మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలపై రాష్ట్ర కార్యవర్గం కృషి చేస్తుందని, పెన్షనర్లు కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాజీవ్‌నగర్ శాఖ అధ్యక్షులు కృష్ణశర్మ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

**బంజారాహిల్స్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న ముగ్గురు యువకులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణానగర్ ఏ బ్లాక్‌లో ముగ్గురు యువకులు నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ రాజశేఖర్ అక్కడకు చేరుకుని వి.ప్రవీణ్, సాయి ప్రణీత్, డి.జస్వంత్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.15 వేలు విలువ చేసే 20 బండిల్స్ చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు.

### డైరీ ఆవిష్కరణ



ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదివారం తెలంగాణ ఎనర్జీ అకౌంట్స్ సర్వీస్ అసోసియేషన్-2025 డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.ఎం.తులసీనాగరాణి, సెక్రటరీ జనరల్ పి.శ్రీనివాస్, చీఫ్ అడ్వైజర్ డా.సీహెచ్.చంద్రుడు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు నగదు పురస్కారాలు అందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్



ముగ్గుల పోటీలను తిలకిస్తున్న అతిథులు, ఎమ్మెల్యే

# సంక్రాంతి ముందే వచ్చింది..

## ఆహ్లాదకరంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు



మొదటి బహుమతి గెలుచుకున్న ముగ్గు



రెండో స్థానంలో నిలిచిన ముగ్గు

సికింద్రాబాద్/బౌద్ధనగర్ జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి, ఏబీఎన్' నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్టవారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగిసెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) భాగస్వామ్యంతో ఆదివారం సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో మారేడుపల్లి షెన్వాయ్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఆహ్లాదకరంగా జరిగాయి. కంటోన్మెంట్, సికింద్రాబాద్, సనత్‌నగర్ నియోజకవర్గాలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగు, రంగుల చుక్కల ముగ్గులను చక్కగా వేశారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మారేడుపల్లికి చెందిన టి.భారతీకి (రూ.6వేలు) మొదటి బహుమతి, సీతాఫల్‌మండికి చెందిన జి.వనజకు(రూ.4వేలు) రెండోవ బహుమతి, న్యూబోయినపల్లికి చెందిన ఉషారాణికి(3వేల రూపాయలు) మూడో బహుమతిని గెలుచుకున్నారు. విజేతలకు కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేశ్ బహుమతులను అందజేశారు. ముగ్గులు బాగా వేసిన ఇద్దరు చిన్నారులు నిహారిక, అశ్వితలకు చేరో వెయ్యి రూపాయలు నగదు బహుమతులను అందజేశారు. వి.అరుణ్ కుమారి, పద్మావతి, విజయలక్ష్మి, భానురేఖలు జడ్జిలుగా వ్యవహరించారు.

'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ రిపోర్టర్ చంద్రశేఖర్, సబ్ ఎడిటర్ కటకం భాస్కర్, జోన్ ఇన్‌చార్జి మూర్తి రవికుమార్, విలేకరులు రాజయ్య, ఉలుసు బ్రహ్మానందం, కందుకూరి సాగర్‌బాబు, నెమలికంటి జగదీష్, మురళి, విష్ణు, ఏడీవీటీ ఇన్‌చార్జి అంజయ్య, ఫొటోగ్రాఫర్ చిట్టిబాబుతో పాటు మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మదా, మారేడుపల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గుమ్మడి వెంకటేశం, బోర్డుమాజీ సభ్యురాలు నళిని కిరణ్, సుబ్రమణేశ్వరస్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, శ్రీసుబ్రమణేశ్వరస్వామి మాజీ చైర్మన్ సంతోష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహిళ యువజన నాయకురాలు సి.వైష్ణవి, నాయకుడు పెద్దాల నరసింహయాదవ్, ప్రముఖ డాక్టర్ పద్మావతి, మారేడుపల్లి ఓంశాంతి ఫుడ్స్, ఫికెట్ శ్రీరామకేటరింగ్ నిర్వాహకుడు నాగభూషణంరెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ సౌమ్య, కంటోన్మెంట్ వికాస్‌మంచ్ ప్రతినిధి సంకీ రవీందర్ తదితరులు పాల్గొని ముగ్గులను తిలకించి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, అనురాధ, మారేడుపల్లి కస్తూర్బా మహిళాగాంధీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.అనితారెడ్డి, కార్థానా టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు సుధాకర్ ముగ్గుల పోటీల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో మారేడుపల్లి షెన్వాయ్ మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన ఏబీఎన్- ఆంధ్రజ్యోతి సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీల్లో ఉత్సాహం పాల్గొన్న మహిళలు





మూడో బహుమతి గెలుచుకున్న ముగ్గు



ముగ్గులను తిలకిస్తున్న మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా



ముఖ్య అతిథిగా విచ్చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యేతో సికింద్రాబాద్ జోన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధుల బృందం



ముగ్గులను తిలకిస్తున్న వీఆర్ హాస్పిటల్స్ ఎండీ నందకిషోర్, జనరల్ ఫిజీషియన్ ప్రశాంత్



మన్నె సుబ్రహ్మణ్యం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## మన్నె సుబ్రహ్మణ్యంకు సీఎం నివాళి

కుషాయిగూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ఆకస్మికంగా మృతిచెందిన చర్లపల్లి పారిశ్రామిక వేత్త, జీనియా హాస్పిటల్స్ చైర్మన్ మన్నె సుబ్రహ్మణ్యం దశదిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సలహాదారుడు మంత్రి వేం నరేందర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు. ఆయన చేసిన సామాజిక సేవా కార్యక్రమాల ను గుర్తు చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి, టీటీడీ పాలక మండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, మందముల పరమేశ్వర్‌రెడ్డి, టిజికె మూర్తి, నాగభైరవ సాంబశివ రావు, తాళికోట హరికృష్ణ, బొప్పన రామ్మోహన్ రావు, దేవినేని శ్రీనివాస్, కనకమేడల రాంబాబు, ప్రసాద్, శివానంద్, చింతల నరేష్ ముదిరాజ్, తెలుగు యువత నాయకులు సాయినాగార్జున, హేమంత్, అంకమరావు, విజయ్, బంక రమేష్, మనోజ్, రాజు పాల్గొన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జైరాం చందర్, కొత్త రామారావు, సీతారాం రెడ్డి, సతీష్ బాబు, అరుణ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న రమణాచారి తదితరులు

## 'యువభారతి' ప్రపంచ స్థాయికి ఎదగాలి

### కేవీ రమణాచారి

ఖైరతాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తున్న యువభారతి ప్రపంచ మహాసభలను నిర్వహించే స్థాయికి ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు, సాహితీ వేత్త కేవీ రమణాచారి అన్నారు. యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, సత్కళాభారతి, ఐఐఎంసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సైఫాబాద్ ఐఐఎంసీ కళాశాలలో మూడో తెలుగు వెలుగు సమాఖ్య సమావేశం జరిగింది. సత్కళాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి పిల్లల్లో తెలుగు భాషపై మక్కువ తగ్గుతోందని, ఏఐ రాకతో వారిలో ఆలోచించే నైపుణ్యం తగ్గుతోందన్నారు. ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ.. మొదట 12 సంస్థలతో ప్రారంభమైన తెలుగు వెలుగు కార్యక్రమంలో నేడు 28 సంస్థలు చేరడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, సభాధ్యక్షులు ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం, యువభారతి అధ్యక్షులు ఆచార్య ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల వల్లే మనకు ఆరోగ్యం

### తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

బోయిన్‌పల్లి, జనవరి5 (ఆంధ్రజ్యోతి): మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండి మనం ఆరోగ్యంగా ఉన్నామంటే పారిశుధ్య కార్మికుల వల్లనేనని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. బోయిన్‌పల్లి పబ్లిక్ సెక్టార్ కాలనీలో సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోహైల్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని పారిశుధ్య కార్మికులకు కిట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి సమాజం కోసం పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికోసం సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోహైల్, స్పీకర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా కిట్స్ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు.



బోయిన్‌పల్లిలో పారిశుధ్య కార్మికులకు కిట్లను పంపిణీ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, శ్రీగణేష్

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను కూడా ప్రతినెల వారికోసం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బద్దం బల్వంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్, ముఖేష్ యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తలసానిని ఆహ్వానిస్తున్న ఆలయ చైర్మన్ మురళి

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు ఆహ్వానం

మారేడుపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి) : భువనగిరి వద్ద గల శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హాజరు కావాలని, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆలయ నిర్వాహకులు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ మేరకు ఆలయ చైర్మన్ మానేపల్లి మురళి, మానేపల్లి గోపి ఆదివారం మారేడుపల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానం, జ్ఞాపికలను అందజేశారు.



బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లో ఏర్పాటుచేసిన లవ్ ఫీస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న జంపన్న ప్రతాప్‌తో పలువురు ఫాస్టర్లు

## ఘనంగా క్రిస్‌మస్ లవ్ ఫీస్ట్ వేడుకలు

బోయిన్‌పల్లి, జనవరి5 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవులు క్రిస్మస్ పండగ తర్వాత నిర్వహించుకునే లవ్ ఫీస్ట్ కార్యక్రమం ఆదివారం బోయిన్‌పల్లిలోని బాపూజీనగర్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్టియన్లకు ప్రత్యేకంగా గ్రేవ్ యార్డు ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కృషిచేయనున్నట్లు ఇందుకు ఎమ్మెల్యే శ్రీగణేష్ సహకారం ఉంటుందన్నారు. ప్రతి చర్చి ద్వారా క్రిస్టియన్ల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాస్టర్‌లు బీఎస్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞానమాలను వేస్తున్న డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన

## తొలితరం స్త్రీమూర్తులతోనే స్త్రీకి విముక్తి: పులి కల్పన

బౌద్ధనగర్, జనవరి5(ఆంధ్రజ్యోతి): తొలితరం స్త్రీమూర్తులైన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేని, తొలి దళిత మహిళా రచయిత ముక్తాస్వాలే, జ్ఞాన కిరణం, ఫాతిమాషేక్‌లైన మహనీయుల త్యాగాలతోనే స్త్రీ విముక్తికి బాటలు పడ్డాయని దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. డీబీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం సీతాఫల్‌మండిలో అంబేడ్కర్ విగ్రహానికి ఏడవ జ్ఞాన మాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనవరి మాసంలో తొలితరం స్త్రీమూర్తుల జయంతోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహిళ గృహ కార్మిక సంఘం నేతలు చీకోటి సుజాత, పరమేశ్వరి, శశికళ, స్వాతి, చిత్ర పాల్గొన్నారు.



మేధావుల సంఘీభావ సభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు

## మేధావుల సభకు హాజరుకండి: మంద దేవేందర్

సికింద్రాబాద్, జనవరి5(ఆంధ్రజ్యోతి): జనవరి 11వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమల్కుకై తలపెట్టిన మేధావుల సంఘీభావ సభకు హాజరుకావాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేందర్ ప్రసాద్, ఎంఈఎఫ్ ఆర్టీసీ ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్‌మాదిగ కోరారు. ఆదివారం సికింద్రాబాద్ జేబీఎస్ బస్టాండ్ వద్ద ఆర్టీసీ ఎంఈఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సభకు సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహాజన జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు చుంచు అశోక్, శేషన్న, రాంప్రసాద్, బాబు, అజిత్‌సింగ్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లలో గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌కు చేరుకున్న రైలులో ఓ వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు మార్చురీకి తరలించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ప్లాట్‌ఫాం 5లో రేపల్లె ఎక్స్‌ప్రెస్ బోగి లో గుర్తుతెలియని 45 ఏళ్ల వ్యక్తి చనిపోయి ఉన్నాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు గుండెపోటుతో మరణించి ఉండవచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

### వృద్ధుడి మృతదేహం

లోకో షెడ్డు నుంచి ప్లాట్‌ఫాంపైకి వచ్చిన రైలులో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని రైల్వే పోలీసులు మార్చురీకి తరలించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి చిత్తాపూర్ వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు లోకోషెడ్డు నుంచి వచ్చిన రైలు ప్లాట్ ఫాం నెంబరు 6లో ఆగింది. బోగిలో గుర్తుతెలియని 70 ఏళ్ల వృద్ధుడు చనిపోయి ఉన్నాడు. మృతుడు యాచకుడిగా కనిపిస్తున్నాడని భావిస్తున్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలపై చైతన్యం తీసుకొస్తాం: రామలీల

అడ్డగుట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సికింద్రాబాద్ నియోజక వర్గం అధ్యక్షురాలు రామలీల అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆమె సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సికింద్రాబాద్ నియోజక వర్గంలో 5 డివిజన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలతో పాటు ఇతర పథకాలను ప్రజల్లో చైతన్యం కలిగిస్తామన్నారు. జితేందర్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సంగీత, మేరీ, పద్మ, వెంకటరాజం, రాణి పాల్గొన్నారు.



సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ఆదివారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు కరాటేరాజు, దుర్గాప్రసాద్ ఉన్నారు.

-(బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)